

Question Paper Solution

2023

aglasem.com

Marking Scheme
Telugu Telangana, 189, Class XII

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్
తెలుగు తెలంగాణ 12 వ తరగతి -189
మార్కింగ్ స్కీమ్ 2023 మార్చ్

భాగం – ఎ

1. మొదటి గద్యాంశము జవాబులు **5 X 1 = 5** మార్కులు

i) హీనయానంలో ఏమి ఉండదు**?**

జ:-**a)** విగ్రహారాధన

ii) తవ్వకాలలో ఏమి బయటపడ్డాయి**?**

జ: **d)** ఇండ్లు

iii) బౌద్ధస్థూపం ఎత్తు ఎంత**?**

జ. **b)** ఆరు మీటర్లు

iv) పెద్ద బొంకూర్ విస్తీర్ణం ఎంత**?**

జ. **a) 50**ఎకరాలు

v) ధూళికట్ట బలిష్టమైన దుర్గమని ఎవరు చెప్పారు**?**

జ: **c)** మెగస్తనీసు

2. రెండవ గద్యాంశము జవాబులు **5 X 1 = 5** మార్కులు

i) ఎవరి తరువాత వేములవాడ చాళుక్యులు ఎక్కువకాలం పరిపాలించారు

జ: **a)** శాతవాహనులు

ii) కాకతీయుల కేంద్రం ఏది**?**

జ: **d)** ఓరుగల్లు

iii) కరీంనగర్ జిల్లా చరిత్ర అనే గ్రంధాన్ని రాసిందెవరు**?**

జ: **b)** జైశెట్టి రమణయ్య

iv) వేములవాడ చాళుక్యులు ఎన్ని సంవత్సరాలు పరిపాలించారు**?.**

జ: **200** పైగా

v) వీరు పోషించిన మతం ఏది**?**

జ: **c)** జైన

3. ఈ క్రింది ఛందస్సు సంబంధిత ప్రశ్నలలో మొత్తం పది ప్రశ్నలుఉంటాయి.

8 ప్రశ్నలకు జవాబులు రాయాలి.ఒక ప్రశ్నకు 1 మార్కు చొప్పున ఇవ్వాలి. 8**X**1=8

i) ఇందాక నీదు పలుకుల - ఇది ఏ పద్యపాదం

జ: **c)** కంద

ii) మత్తేభానికి యతి స్థానం ఎన్నవ అక్షరం**?**

జ: **d) 14**

iii) కింది వాటిలో కందపద్య లక్షణము ఏది**?**

జ:. **a)** ప్రాసనియమం ఉంది.

iv) ప్రాసనియమం లేని పద్యం**?**

జ: **b)** ఆటవెలది.

v) ఆటవెలది లో ఉండే గణాలు

జ:. **c)** సూర్య ఇంద్రగణాలు

vi) నీవు సెప్పిన మాటలు నిర్మలములు – ఇది ఏ పద్యపాదము

జ: **a)** తేటగీతి.

vii) మత్తేభం ఏ జాతికి చెందినది**?**

జ:. **c)** వృత్తం

viii) శార్దూలం లో యతిమైత్రి

జ. **a)** అన్ని పాదాలకు ఉంటుంది.

ix) తేటగీతికి లేని లక్షణం

జ: **b)** ప్రాసనియమం

x) మసజసతతగ – అనే గణాలుండే పద్యం**?**

జ:**a)** శార్దూలం

4. అలంకార సంబంధిత ప్రశ్నలలో మొత్తం తొమ్మిది ప్రశ్నలు ఉంటాయి. ఎనిమిది ప్రశ్నలకు జవాబులు రాయాలి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున 8**X**1=8

i) వర్ణించ దలచుకున్న వస్తువు**?**

జ:. **d)** ఉపమేయము

ii) ``తల్లి భూదేవిలా సహనశీలి''- ఇందులోని అలంకారము**?**

జ: **b)**ఉపమాలంకారము

iii) సామాన్యాన్ని విశేషంతోగానీ, విశేషాన్ని సామాన్యంతో గానీ సమర్థించడం**?**

జ:. **c)** అర్థాంతరన్యాసాలంకారము

iv) హనుమంతుడు సముద్రమును దాటెను. మహాత్ములకు సాధ్యం కానిది లేదు- ఇందులోని అలంకారము యేది?

జ: **a)** అర్థాంతరన్యాసాలంకారము

v) ధరలు చుక్కలు తాకుచున్నవి – ఇది ఏ అలంకారము**?**

జ:. **b)** అతిశయోక్తి

vi) రాజు కువలయానందకరుడు – ఇందులోని అలంకారం ఏది**?**

జ: **c)** శ్లేష

vii) శ్లేషాలంకార లక్షణం ఏమిటి**?**

జ: **d)** ఒక పదానికి రెండు అర్థాలుండడం.

viii) ఉన్నదానికంటే ఎక్కువచేసి చెప్పేది ఏ అలంకారము**?**

జ: **c)** అతిశయోక్తి

ix) అతను తాటిచెట్టంత పొడవు ఉన్నాడు - ఇందులోని అలంకారం ఏది**?**

జ:. **a)** అతిశయోక్తి

5.ఒక పద్యాంశమును ఎంపిక చేసుకొని సమాధానములను గుర్తించాలి.

ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున 5**X**1=5

A) మొదటి పరిచిత పద్యాంశమునకు జవాబులు

i) ఈ పద్యం ఏ పాఠ్యభాగం లోనిది.**?**

జ: **d)** విదుర నీతి

ii) ఈ పద్యం రాసిన కవి ఎవరు**?**

జ. **a)** తిక్కన

iii) ఈ మాటలను అన్నదెవరు**?**

జ. **b)** విదురుడు

iv) హితము అంటే ఏమిటి**?**

జ: **c)** మేలు

v) ఇంపు అనే మాటకు అర్థం**?**

జ: **b)** ఇష్టము

(లేదా)

B) రెండవ పరిచిత పద్యాంశమునకు జవాబులు

i) ఈ పద్యం రాసిన కవి ఎవరు**?**

జ: **b)** తిరుమల శ్రీనివాసాచార్య

ii) మకరందం అంటే ఏమిటి**?**

జ. **a)** తేనె

iii) ఈ పద్యం ఏ పాఠ్యభాగం లోనిది.**?**

జ: **c)** రవ్వల పతాక

iv) ఈ కవి రాసిన మరో గ్రంథం**?**

జ: **d)** గంగాతరంగాలు

v) ఈ పద్యం లో కవి దేన్ని గురించి రాశాడు**?**

జ: **a)** భారతదేశం

6. పరిచిత గద్యము చదివి ప్రశ్నలకు సమాధానములు రాయాలి. **5 X 1= 5**

గద్యాంశము జవాబులు

i) భాష మానవ _____ వచోరూపం**?**

జ:**d)** సంస్కృతికి

ii) పంచమ వేదం ఏది**?**

జ: **b)** భారతం

iii) ఆదికావ్యము ఏది**?**

జ. **a)** రామాయణం

iv) అందరి హృదయాలలో ఉన్న కవి ఎవరు**?**

జ.**c)** కాళిదాసు.

v) భాష దేశానికి.....

జ: **d)** హృదయం

7. ప్రశ్నలు చదివి**,** ఇవ్వబడిన ఆరు ప్రశ్నలలో నాలుగింటికి సరియైన జవాబులు రాయాలి.

నాలుగు ప్రశ్నలకు నాలుగు మార్కులు 4**X**1=04

i) పెద్దన రచన ఏది**?**

జ. **a)** మనుచరిత్ర

ii) శ్రీకాళ హస్తీశ్వర మాహాత్మ్యం రాసినది ఎవరు**?**

జ: **d)** ధూర్జటి

iii) కింది వాటిలో శ్రీశ్రీ రాసింది ఏది**?**

జ: **c)** మహాప్రస్థానం

iv) తిమిరంతో సమరం రాసింది ఎవరు**?**

జ:. **b)** దాశరథి

v) కింది వారిలో ప్రాచీన కవి ఎవరు**?**

జ:. **c)** పెద్దన

vi) ధూర్జటి ఎవరి ఆస్థానకవి**?**

జ:. **a)** శ్రీకృష్ణదేవరాయలు

భాగం - బి (**PART-B)**

8. గద్య, పద్య భాగాలనుండి ఇవ్వబడిన మూడు ప్రశ్నలనుండి రెండింటికి క్లుప్తముగా సమాధానమును రాయాలి. 2**X**3=06

పాఠం పేరు, రచయిత/రచయిత్రి పేరు 1 మా

విష యమునకు 1 మా శైలి - 1 మా

ప్రతి ప్రశ్నలో తప్పక పాఠం పేరు, రచయిత పేరు చెబుతూ, విషయాన్ని చెప్పాలి.

భాషా వ్యాకరణ దోషాలు ఎన్ని ఉన్నా అర మార్కు కన్నా ఎక్కువ తీయరాదు.

i) పొసగని మాటలవల్ల కలిగే అనర్థాలేవి?

జ. విదుర నీతి-తిక్కన- మహాభారతం- - అర మార్కు

స్నేహ విరోధాలు గానీ,జ్ఞానాజ్ఞానాలు గాని ,ధర్మాధర్మాలు గాని,,అధిక నైచ్యాలు గాని తమ మాటల తీరు బట్టి మాత్రమే వస్తాయి. కనుక చక్కగా మాట్లాడాలి.నోటికివచ్చినట్లుగా గర్వం తో మాట్లాడితే దాని వల్ల అన్నీ అనర్థాలు కలుగుతాయి. శరీరం లోకి దిగిన బాణాలైన ,ఏదో ఒక ఉపాయం తో తొలగించవచ్చు కాని, మనసులో గట్టిగా నాటుకున్న మాటల వల్ల స్నేహం,జ్ఞానం.ధర్మం ,అభ్యుదయం మొదలైనవి లభిస్తాయి. కానీ పొసగని మాటల వల్ల పగ,కలక. పాపగతి , తులువతనంమొదలైనవి కలిగి అవి ఎన్నో అనర్థాలకు దారితీస్తాయి.

ii) రావి భారతి గురించి వ్రాయండి?

రచయిత్రిపరిచయం

రావి భారతి నల్లగొండ జిల్లా భువనగిరి సమీపంలోని బొల్లెపల్లిలో జూన్16 వ తేదీన 1936లో జన్మించింది. ఈమె సీతాదేవి, రావి నారాయణరెడ్డిగారల కూతురు. రావినారాయణరెడ్డి నిజాం నిరంకుశ పాలనను ఎదురించిన వీరుడు,

చారిత్రక తెలంగాణ సాయుధపోరాట యోధుడు. రావి భారతి తల్లిదండ్రులు సాయుధ పోరాటంలో పాల్గొంటూ అజ్ఞాతంలో ఉండటంతో రావి భారతి హైదరాబాద్ లోని బాలికల వసతిగృహంలో ఉంటూ పాఠశాల విద్యనభ్యసించింది.

కొత్వాల్ శ్రీ రాజాబహద్దూర్ పింగళి వెంకట రామారెడ్డిగారి సంరక్షణలో పెరిగింది.

శ్రీమతి రావిభారతి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు ఎం. ఏ

చదవడమే కాకుండా 'ప్రబంధాలలోని పదప్రయోగ పద్ధతి'పై పరిశోధన చేసి డాక్టరేటు పట్టాను పొందింది. రాజాబహద్దూర్ వెంకట్రామారెడ్డి కళాశాలలో తెలుగు
ఉపన్యాసకులుగా పనిచేసి రాష్ట్రప్రభుత్వ ఉత్తమ అధ్యాపక పురస్కారాన్ని స్వీకరించింది.
తెలుగు విశ్వవిద్యాలయం నుండి సాహిత్య పురస్కారం అందుకున్నది. సాహిత్య
వ్యాసాలు, వ్యాస తరంగాలు, వ్యాసభారతి అనే గ్రంథాలతో తెలుగు సాహిత్య పరిశోధనలో తనదైన దృక్పథాన్ని వ్యక్తపరచింది.
అనేక సాహిత్య, సామాజికసంస్థల అభివృద్ధికి కృషిచేస్తూ అభ్యుదయ భావాలను ఆచరణలో చూపిన రావి భారతి ఫిబ్రవరి 29వ తేదీ 2000 సం॥లో తుదిశ్వాస విడిచింది.

iiiమాతాజీ మహారాణి చేసిన సేవలేవి?

మాతాజీ మహారాణి తపస్విని గా పేరొందిన సునంద బాల వితంతువు. ఈమె ఇల్లు వదిలితామ్రపర్ణి నదీ తీరము చేరుకొని తపస్సు చేసింది. తండ్రి ఆమెను ఇంటికి తీసుకు వచ్చారు. కానీ అతను చనిపోయిన తరువాత, ఉద్యమ కాలంలో తుపాకులను శుభ్ర పరిచింది. ఆ కారణంగా ఆమెను నిర్బంధించి జైలుకు పంపింది. జైలునుంచి విడుదల కాగానే నైమిశారణ్యానికి వెళ్ళి గౌరీ శంకరుణ్ణి ఉపాసించి మాతాజీ మహారాణి తపస్వినిగా పేరు పొందింది.కలకత్తా చేరుకుని
గతంలో విప్లవకారులతోఉన్న సంబంధాలనుపునరుద్ధరించుకొని వారికి ఆయుధాలకు సంబంధించిన సహాయాన్ని అందించింది.1901లో ఆమె కార్యక్రమాలు వేగం పుంజుకున్నాయి. కలకత్తాలో మహాశక్తి పాఠశాలను నెలకొల్పి భారతీయ
విద్యలను స్త్రీలకు అందుబాటులోకి తెచ్చింది. 1907లో చనిపోయిన మాతాజీ మహారాణి తపస్వినిగా నిలిచింది.

9. ఇవ్వబడిన రెండు ప్రశ్నలనుండి ఒక దానికి వంద పదాలలో సమాధానమును రాయాలి. **1X5=5**

పాఠం పేరు, రచయిత/రచయిత్రి పేరు 1 మా విషయం - 3 మా శైలి - 1 మా
ప్రతి ప్రశ్నలో తప్పక పాఠం పేరు, రచయిత పేరు చెబుతూ, విషయాన్ని చెప్పాలి.

i) భాష వల్ల కలిగే ఉపయోగాలేవి**?**

రచయిత**,** గ్రంథ పరిచయం 1మా **,**విషయము 3 మా .శైలి 1 మా

అక్షరదోషములు ఎన్ని ఉన్ననూ అర మార్కు కన్నా ఎక్కువ తీయరాదు.

(ఇరివెంటి కృష్ణమూర్తి-ఇరివెంటి వ్యాసాలు - భాష - చరిత్ర – సంస్కృతి) పరిచయం భాష మానవుడు కల్పించుకున్నది. భాష జనం కోసం వినియోగించుకున్నాడు. మానవునిజీవితంతో పాటు భాష మారుతూ వచ్చింది. మనిషి మారుతున్నాడు. భాష మారుతూ ఉన్నది. భాష సహజంగా కృత్రిమం. మానవ కల్పితం. మానవ సంస్కృతిలో ఒక అంగం భాష. మానవుడు భాష ద్వారా తన అనుభవాలను భద్రపరచి ఇతరులకు తరతరాలకు అందించే సామర్థ్యం సంపాదించుకున్నాడు. భాష ద్వారా మానవుని ఉనికి**,** అలవాట్లు**,**మనస్సునూ అర్థం చేసుకోవచ్చు. భాష మానవ సంస్కృతికి వచోరూపం. భాష ద్వారా మానవు దధిరోహించిన మహోన్నత శిఖరాలను సందర్శించవచ్చు. భాష మనిషి చరిత్రను చెప్పుతుంది. భాష మనిషి వ్యక్తిత్వాన్ని వికసింపజేస్తుంది. భాష సరస్వతికి వచోరూపం. మన సంస్కృతికి హృదయం వంటిది. భాష మానవ చరిత్రను చెబుతుంది.భాష మనిషి వ్యక్తిత్వాన్ని వికసింప జేస్తుంది.

(ii) సినారె కవిత్వం గురించి రాయండి**?** **1x5=5**

రచయిత**,** గ్రంథ పరిచయం - **1** మార్కు**,** విషయము **3** మార్కులు **1** మార్కు

అక్షర దోషములు ఎన్ని ఉన్ననూ - **½** మార్కు కన్నా ఎక్కువ తీయరాదు.

సినారె కవిత్వం మానవతా వాదం- డా.రావి భారతి .

'కలం' చాలా శక్తి వంతమైనదని నమ్మేవాళ్ళలో నారాయణ రెడ్డి ఒకరు. కలం**,** గళం ఈ రెంటి బలంతో మతోన్మాద మన్న నన్న దుష్టశక్తుల నుంచి కులవ్యాకుల కుత్సిత రాజకీయ విషదృక్కుల నుంచి మానవతను కాపాడవచ్చు నంటారు. అక్షరాన్ని ఆధారం చేసుకుని అంబరం దాకాపాకవచ్చునంటాడు.

అభ్యుదయ దృక్పధంలో మానవత్వాన్ని ఊతగా గొని గమ్యం వైపు నడిచిపోతున్న కలం నారాయణరెడ్డి గారిది. సాయుధ సమరాన్ని అంతగా సమర్థించనట్లు కనిపించినా దాని వెనుక ఉన్న త్యాగశీలతనూ**,** చిత్తశుద్ధినీ**,** సమతాభావాన్ని సంపూర్తిగా మెచ్చుకుంటాడు.

'నమస్కరిస్తాను నమ్మిన నిజానికి కట్టుబడ్డ ఇజానికి" అంటాడే కాని 'ఇజాల భుజాలు' తడుముకునే తత్వం కాదాయనది. ఆయన ఇజం ఒక్కటే అది హ్యుమని టీరియ'నిజం'. నారాయణరెడ్డి ఆశాజీవి. ఎన్నటికైనా సమాజం అంధకారాన్ని చీల్చుకుంటూ ఆనందతీరాలకు చేరుకుంటుందన్న నమ్మకమాయన కున్నది.

"శిశిరం నుంచి వసంతానికి
చీకటి నుంచి ప్రభాతానికి
నిరాశ నుంచి ఆశాశిఖరానికి" నడిపించే మార్పు తప్పకుండా వస్తుం దంటాడు.

నలువది కోట్లు గళమ్ములు పలుకు పాట ఒకటే
నలునది కోట్ల జనమ్ములు నడుచు బాట ఒకటే

10. ఇవ్వబడిన రెండు పద్యాలలో ఒక దానికి ప్రతిపదార్థం రాయాలి. **1× 5= 5**

కవిపేరు, పాఠం పేరు, గ్రంథం పేరు 1 మా
అన్వయపూర్వకంగా ప్రతిపదార్థం 4 మా
భాషా వ్యాకరణ దోషాలు ఎన్ని ఉన్నా అరమార్కు కన్నా ఎక్కువ తీయరాదు.

(i) దక్కెను రాజ్యమంచు నకటా! యిటు దమ్ముని భాగమీక నీ
వెక్కటి మ్రింగఁజూచె దది యెట్లఱుగున్**?** విను, మీను లోలతన్
గ్రక్కున నామిషంబు చవి గాలము మ్రింగిన చాడ్పు నూనెయి;
ట్లుక్కివుడైన నీ కొడుకు నుల్లము నున్నటు లాడఁగూడునే**?**

కవి పరిచయం:- ఈ పద్యం తిక్కన రచించిన ఆంధ్ర మహాభారతం ఉద్యోగ పర్వంలోని ద్వితీయాశ్వాసం నుంచి గ్రహించిన 'విదురనీతి' అనే పాఠ్యభాగంలోనిది.

సందర్భం:- ఈ మాటలు విదురుడు ధృతరాష్ట్రునికి నీతులు బోధిస్తున్న సందర్భం లోనిది.

అకటా = అయ్యో ; రాజ్యము = రాజ్యము ; దక్కెను = దక్కింది ; అంచున్= అంటూ; ఇటు = ఈవిధంగా ;

తమ్ముని =తమ్ముడైన పాండురాజుయొక్క ; భాగము = రాజ్యభాము; ఈక = ఈయకుండా ; నీవు = నీవు ;

ఎక్కటిన్ = ఒక్కడివే; మ్రింగన్=తినుటకు(అనుభవించుటకు) ; చూచెదు = చూస్తున్నావు; అది = అది;

ఎట్లు = ఏవిధంగా ; అఱుగున్ = జీర్ణమవుతుంది; విను = వినుము; మీను = చేప;

లోలతన్ = మిక్కిలి ఆశతో;

గ్రక్కునన్ = వెంటనే ; ఆమిషంబు చవిన్ = మాంసపు రుచితో; గాలమున్ = గాలాన్ని;

మ్రింగిన చాడ్పు = మ్రింగిన విధముగా; చూపె =ఉందికదా!; ఇట్లు = ఈవిధంగా

;ఉక్కివుడైన = వంచకుడైన;

నీ కొడుకు = నీకుమారుడైన దుర్యోధనుని; ఉల్లమునన్ = మనస్సునందు ; ఉన్నటులు = ఉన్నవిధముగా ;

ఆడగూడునే = మాట్లాడవచ్చునా?

(ii) ముక్కొత్తు జెక్కొత్తు ముక్కనుబులు ము

నక్కెత్తు గడు పొత్తునట వీపునివురు

బెరుగంగవలెనని తరుణి వీడ్వడగ

జరణము ల్కరములు జాగంగ దిగుచు

నలుగులు నలుచు సర్మిలి గట్టిపెట్టి

జలములు వీపున జఱచు నంతంత

వెగచి బెగడ కుండ వెన్ను ప్రేయుచును

కవి పరిచయం:- ఈ పద్యం పాల్కురికి సోమనాథుడు రచించిన బసవపురాణం

తృతీయాశ్వాసంనుంచి గ్రహించబడిన " బెజ్జ మహాదేవి" అను పాఠ్యభాగం లోనిది.

సందర్భం:- బెజ్జమహాదేవి పరమశివుణ్ణి కుమారునిగాభావించి బాల్యోపచారాలు చేసిన సందర్భంలోనిదీ పద్యం

ప్రతిపదార్థం:-

తరుణీ = బెజ్జమహాదేవి ముక్కు+ ఒత్తున్= ముక్కును ఒత్తుతుంది ; చెక్కు + ఒత్తున్ =చెక్కిలిని ఒత్తుతుంది;

ముక్కన్ను + పులుము =మూడు కన్నులను పులుముతుంది; అక్కు + ఒత్తుక= రొమ్ము ఒత్తుతుంది;

కడుపు +ఒత్తున్ = రొమ్ము వత్తుతుంది ;వీపు నిమురు = వీపును నిమురుతుంది;

చరణములు = కాళ్ళు;

కరములు = చేతులు ; చాగంగ = సాగునట్లుగా; తిగుచున్ = లాగుతుంది; పెరుగుగ వలెను + అని = బాగా ఎదగాలి అని; ఇతడు (శివుడు) నలుగులు నలుచు= నలుగులు పెట్టును; అర్మిలిన్ =ప్రేమతో గట్టిపెట్టి = గట్టిగా నలిచి;
జలములు = నీరు వీపునన్ వీపుమీద ; చరచున్ = చరచుతుంది;
అంతతన్ = అంతలోనే; వెగచి = బాధతో;బెగడకుండ = భయపడకుండ ;వెన్ను ప్రేయుచున్ = వీపుమీద చఱచుచు

11. సాహిత్య చరిత్రలో ఒక ప్రశ్నకు వందపదాలలో సమాధానమును రాయాలి. **1X5=5**

1) పెద్దన కవితా శైలిని గురించి రాయండి
కవి జీవితంగురించి - 1 మార్కు
కవి రెండు రచనలు1 మార్కు, కవి రాసిన ఒక గ్రంధం నుండి కొన్ని కవితలను లేదా ఒకటి రెండు పద్యాలు ఉదాహరిస్తూ విషయ వివరణ చేస్తే 3 మార్కులు భాషా వ్యాకరణ దోషాలు ఎన్ని ఉన్నా అరమార్కు కన్నా ఎక్కువ తీయరాదు.

ఆంధ్ర కవితా పితామహునిగా పేరుగాంచిన అల్లసాని పెద్దన శ్రీ కృష్ణదేవరాయల ఆస్థానంలో అష్టదిగ్గజములలో అగ్రగణ్యుడు. సంస్కృతాంధ్ర కవిత్వం ఎలా ఉండవలెను అని ఒక ఉత్పలమాల ఆశువుగా చెప్పి రాయల చేత సన్మానం గండపెండేరం తొడిగించుకున్నవాడు. ఇతడు రచించిన మనుచరిత్ర ఆంధ్రవాఙ్మయములో ప్రథమ ప్రబంధముగా ప్రసిద్ధికెక్కినది. ఇతను కవి మాత్రమే కాక రాచకార్యాలలో కూడా రాయల వారికి సలహాలు ఇచ్చే వాడు . అందుకే ఇతనిని పెద్దనామాత్యుడు అని కూడా అంటారు. ఇతడు నంద వరీక బ్రాహ్మణుడు.

ఉ. ముద్దుగ గండ పెండేరమున్ గొనుడంచు బహూకరింపగా
నొద్దిక నా కొసంగుమని యొక్కరు గోరగ లేరు లేరొకో

అని రాయల వారు సగము పద్యము చదవగా, మిగతా పద్యమును అల్లసాని వారు ఈ విధముగా పూరించారు. పెద్దన బోలు పండితులు పృథ్విని లేరని నీ వెరుంగ పెద్దన కీ దలంచినను బేరిమి నా కిడు కృష్ణ రాణ్ణపా ఇతఁడు బళ్లారి ప్రాంతము నందలి దోపాడు పరగణా లోని దోరాల అను గ్రామము వాసస్థలముగా కలవాఁడు. ఈయన శాలివాహనశకము 1430 సంవత్సరమున జన్మించినట్లు తెలియఁబడుచున్నది. కృష్ణదేవరాయలవారి ఆస్థానపండితులు ఎనమండ్రలోను ఈతఁడు ఒక్కఁడు అయి

ఉండినదికాక ఆరాజుచే ఆంధ్రకవితాపితామహుఁడు అను బిరుదాంకము సహితము పడసెను. ఈతని కృతి స్వారోచిషమనుసంభవము. ఇది మిక్కిలి ప్రౌఢకావ్యము.ఈ కావ్యానికి కృతి భర్త శ్రీ కృష్ణ దేవ రాయల
అల్లసాని వారిదే ప్రాంతం అన్న విషయం ప్రసక్తికి వచ్చినపుడు వేటూరు ప్రభాకరశాస్త్రిగారు 'బళ్లారి ప్రాంతమందలి దోపాడు పరగణాలోని దోరాల/ దోర్నాల గ్రామమీతని నివాసస్థలము' అన్నారు. కాని పరిశోధకులు అధిక సంఖ్యాకులు పెద్దన కోకటం గ్రామమన్నారు. ఒకప్పటి కడప జిల్లాలోని కమలాపురానికి సమీపంలో కోకట అగ్రహారం ఉంది. రాయలు గారు ఈ అగ్రహారమును దానముగా పెద్దన గారు ఇచ్చినారని ఒక పద్యము నందు చెప్పు కొన్నారు.

సీ.ఎదురైనచో దన మద కరీంద్రము నిల్పి కేలూత యొసగి యెక్కించు కొనియె
కోకట గ్రామాద్యనేకాగ్రహారంబు లడిగిన సీమలందునిచ్చె
మను చరిత్రం బందుకొన వేళ బుర మేగ బల్లకి దన కేల బట్టి యెత్తె
బిరుదైన కవిగండపెండేరమున కీవె తగుదని తానె పాదమును దొడిగె

గీ.'ఆంధ్ర కవితా పితా మహ అల్లసాని
పెద్దన కవీంద్ర యని నన్ను బిలుచునట్టి
కృష్ణరాయలతో దివి కేగ లేక
బ్రదికి యున్నాడ జీవచ్ఛంబనగుచు.
ఆ గ్రామంలో సకలేశ్వరుడూ ఉన్నాడు. ప్రక్కన పెద్దనపాడు ఉంది. ఆయన పేరు మీదనే పెద్దనపాడు ఏర్పడిందంటారు.

ii) శ్రీ శ్రీ అభ్యుదయ భావాలను తెలపండి
శ్రీ శ్రీ పూర్తి పేరు శ్రీరంగం శ్రీనివాస రావు ఈయన రచించిన మహా ప్రస్థానం తెలుగు సాహిత్యపు దశను, దిశ ను మార్చిన పుస్తకం ' తన రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తునే మరికొన్ని గొప్ప రచనలు చేశాడు. ఎన్నో సినిమాలకు మాటలు, పాటలు రాశాడు. కేంద్ర సాహిత్య అకాడమీ రాజా లక్ష్మీ ఫౌండేషన్ అవార్డులను పొందారు. అభ్యుదయ రచయితల సంఘానికి (అరసం) అధ్యక్షునిగా పని చేశాడు. వీరి ఆధ్వర్యంలోనే విప్లవ రచయితల సంఘం (విరసం) ఏర్పడింది.

ఆధునిక తెలుగు సాహిత్యంలో మహా ప్రస్థానం కావ్యం అత్యున్నత స్థానంలో నిలిచి శ్రీశ్రీని మహా కవిని చేసింది. తెలుగు వారిని వుర్రూతలూగించిన ఎన్నో గొప్ప సినిమా పాటలను అతను రచించాడు. అల్లూరి సీతారామరాజు సినిమాలో ఆయన రాసిన తెలుగు వీర లేవరా అనే పాట ప్రజల్ని అభ్యుదయ భావాల వైపు మరల్చింది.

కదిలేదీ కదిలించేది
పెను నిద్దర వదిలించేదీ
పరిపూర్ణ పు బతుకిచ్చే ది
కావాలోయి నవక వనానికి

అని ఎలుగెత్తి చాటి అభ్యుదయ కవిత్వపు నిజ లక్షణాల్ని నిర్వచించాడు శ్రీ శ్రీ ఆనాటి నుంచి ఈనాటి వరకు తెలుగులో చెప్పుకోదగిన నవ్య కవిత్వం అంతా శ్రీశ్రీ వేసిన బాటలో, కొత్త పరిధిలో నడిచింది. అందు వల్లనే ఆయన కవిత్వం అనువాదం కాకపోయినా తెలుగు రాని వాళ్ళను కూడా ఆకట్టుకోగలిగింది. 1930 దాకా తెలుగు సాహిత్యం నన్ను నడిపించింది. ఆ తర్వాత నుంచి నేను దాన్ని నడిపిస్తున్నాను. దిస్ సెంచరీ ఈ జ్ మైన్ అని సాధికారికంగా చెప్పగలిగిన తెలుగు కవి శ్రీ శ్రీ ఒక్కడే. సమాజ స్థితి మీద భారత దేశ వ్యవస్థ మీద ఆయన ఎన్నో వ్యాసాలు రాశాడు. శ్రీ శ్రీ మహాకవిగా పరిణతి చెందడానికి పాశ్చాత్య ఆధునిక రచయిత ల ప్రభావం ఎంతో దోహద పడింది. కవి సంఘానికి మార్గదర్శకుడు కావాలి. అందుకనే వడివడిగా ప్రజలందర్నీ ముందుకు నడిపించే విప్లవ పంథా. అభ్యుదయ రీతి అని తన అభ్యుదయ పత్రికలో రాశాడు శ్రీ శ్రీ .

నైలునది నాగరికతలో సామాన్యుని జీవన మెట్టిది,
తాజమహల్ నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీ లెవరు?

అని శ్రీశ్రీ తన అభ్యుదయ భావాలతో చరిత్రకు నూతన అర్థాన్ని చెప్పాడు.
ఆయన కవిత్వంలో అనవసర శబ్దాలకు తావు లేదు. తెలుగు సాహిత్యంలో ఆయన చేపట్టని ప్రక్రియ లేదు. రచనకి సాంఘిక ప్రయోజనం వున్నదని విశ్లేషించిన కవి శ్రీ శ్రీ .

12. ఒక ప్రశ్నకు నూట ఇరవై పదాలలో సమాధానమును రాయాలి. **1x 6=06**

కింది వాటిలో ఒక ప్రశ్నకు 120 పదాలలో వ్యాస రూప సమాధానం వ్రాయండి.

రచయిత పేరు - వివరాలు, నాటకం పేరు 1 మా

పాత్రల పరిచయం 2 మా విషయ వివరణకు 3 మా

భాషా వ్యాకరణ దోషాలు ఎన్ని ఉన్నా అరమార్కు కన్నా ఎక్కువ తీయరాదు.

1. తొలకరి నాటకంలోని చంద్రం పాత్రను గురించి రాయండి

రామయ్య పార్వతమ్మ ల ఏకైక సంతానం చంద్రం. బాగా చదువుకున్నవాడు. వ్యవసాయంలో అనుభవం లేకున్నప్పటికీ స్వయంగా భూములు దున్నుకోవాలనే నినాదంతో వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నాడు. చిన్నవాడని తండ్రి కేవలం ఒక సంవత్సరం మాత్రమే వ్యవసాయం, చేయడానికి అంగీకరించాడు. ఏరువాక పున్నమి పండుగ సందర్భంగా చంద్రం పట్నం నుండి రావడానికి బండి పంపిస్తాడు అతని తండ్రి రామయ్య చంద్రం రావడం తో అందరూ ఆనందిస్తారు. రామయ్య చంద్రాన్ని పిలిచి ఈ సంవత్సరం వ్యవసాయం ఎలా చేయాలో ఆలోచించ మంటాడు. ప్రతి సంవత్సరం పంటలు పండుతాయా అని చంద్రం వ్యంగ్యంగా సమాధానమిస్తాడు. రామయ్య మంచి ఆలోచనలు చేయమని సున్నితంగా మందలిస్తాడు. వీరయ్య ఎడ్లను చెరువు దగ్గరకు తీసుకొని వెళుతుంటే చంద్రం వాటిని దారి మళ్లించి గొడ్ల సాల వైపుకు తరలించాలనుకొంటాడు.

ఒక ఎద్దు పొడవబోతే చంద్రం దానిని కర్ర తీసుకొని ఇష్టానుసారం కొడతాడు. అది చూసిన తండ్రి ప్రాణం కంటే మిన్నగా పెంచుకున్న పశువుల్ని కొట్టడం సహించ లేనంటూ .చంద్రం చెంప ఛళ్ళు మనిపిస్తాడు. తానిక్కడ . వుండనని వెళ్ళి పోతానని చంద్రం తండ్రిని ఎదిరిస్తాడు. తండ్రి చంద్రంను బ్రతిమాలడంతో అందరం కలిసే వుండి పండుగ జరుపుకుందాం అని మనసు మార్చుకుంటాడు. చివరకు బాధ్యతగా ప్రవర్తిస్తాడు. ఒక దశలో కొడుకును పిలిచి తామే ఇంట్లోంచి వెళ్ళి పోతామని బిడ్డల్ని హాయిగా వుండమని అనడంతో తండ్రి ఔదార్యాన్ని చూసి చంద్రం సిగ్గు పడి క్షమించమని కోరుకుంటాడు

తొలకరి - రచయిత - కె.ఎల్. నరసింహారావు

(ii). స్వాతంత్ర్య వాహిని నాటిక సారాన్ని రాయండి

దేశం కోసం స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న రంగనాధం జైలు పాలవుతాడు. గాంధీ గారు రంగ నాధం ఇంటికి వచ్చి వారి కుటుంబాన్ని ఓదారుస్తారు. తర్వాత జైలు నుంచి విడుదలైన రంగనాధం గాంధీ గారు తన ఇంటికి వచ్చినప్పుడు లేనందుకు బాద పడతాడు. గాంధీ గారు తిరిగిన తన ఇంటి ప్రదేశాన్ని వైకుంఠం గా భావిస్తాడు. రంగనాధాన్ని కలవడానికి వచ్చిన రాఘవయ్యకు దేశ పరిస్థితుల్ని వివరిస్తాడు. వూళ్లో వున్న రైతుల పరిస్థితి సహకార సంఘాల బాగోగుల్ని రాఘవయ్య రంగనాధాన్ని అడిగి తెలుసు కుంటాడు. రాఘవయ్య ఆలోచనా విధానం రంగనాధానికి నచ్చడంతో ఆయన్ని మెచ్చుకుంటాడు. మరో వ్యక్తి వెంకట్రామయ్య రంగనాధాన్ని కలుస్తాడు. ఇద్దరి లక్ష్యం ఒక్కటే తెల్లవారిని వెళ్ళ గొట్టడం. దేశసేవ పేరుతో వీళ్ళు స్వాతంత్ర్య పోరాటం. చేస్తున్నందుకు జమిందారు బాధ పడతాడు.

రాఘవయ్యను పిలిచి తన తండ్రి అప్పు తీర్చలేక 7 వేలకు ఇల్లు రాసిచ్చాడు. వడ్డి కలిపితే 10 వేలు అయిందని జాలితో మిగతా మొత్తాన్ని వదిలేస్తున్నట్లుగా జమిందార్ చెబుతాడు. రంగనాధాన్ని మరలా పోలీసులు అరెస్టు చేయగా వెంకట్రామయ్య అడవుల్లోకి వెళ్లి పోతాడు. వెంకట్రామయ్యను అప్పజెప్పమని పోలీసులు జమిందార్ ఇంట్లో మకాం పెడ్తారు. వెంకట్రామయ్య ఇద్దరు పోలీసులను చంపి వేస్తాడు. పోలీసులు తుపాకులతో ఏడుగురు రైతులను సహకార సంఘం వద్ద బలి చేస్తారు. రాఘవయ్య ద్వారా సరస్వతి ఈ విషయాలను తెలుసు కుంటుంది. సరస్వతి అరణ్యంలో వున్న వెంకట్రామయ్య వద్దకు వెళ్తుంది. హింసా మార్గాన్ని వదలమని సరస్వతి సలహా ఇస్తుంది. ప్రజల క్షేమం కోరుతూ వెంకట్రామయ్య లొంగి పోతాడు. ఇంతలో స్వాతంత్ర్యం సిద్ధించి జైలు నుంచి రంగనాధం విడుదలవుతాడు. చివరికి అహింసా మార్గమే జయించందని అందరూ అభిప్రాయ పడతారు. మహాత్ముని దయ వల్లనే స్వాతంత్ర్యం సిద్ధించిందని అందరూ సంతోషిస్తారు.

పాఠం పేరు. స్వాతంత్ర్య వాహిని

రచయిత పేరు. దాశరధి రామకృష్ణమాచార్య

పాఠం పేరు, రచయిత పేరు. రాస్తే మార్కు

120 పదాలలో సమాధానం రాస్తే **4** మార్కులు

13. వ్యాసరచన - ఒకదానికి 150 పదాలలో సమాధానమును రాయాలి. **1 X 7=7**
ఇరవై పంక్తులు ఉండాలి. విషయానికి - 4 మార్కులు, శైలికి 2 మార్కులు, భాషకు 1 మార్కు.భాషా వ్యాకరణ దోషాలు ఎన్ని ఉన్నా ఒక మార్కు కన్నా ఎక్కువ తీయరాదు. సరళమైన వాక్యాలలో వ్యాసం ఉండాలి.

వ్యాసములో తప్పక ప్రారంభం, విషయం, ముగింపు, చివరగా సందేశంతో పాటుగా చక్కగా పేరాల విభజన ఉండాలి. విషయ ప్రాధాన్యతను అనుసరించి నిర్వచనాలు, ప్రాధాన్యాలు, ఆపై అంశానికి తగిన విధంగా రకాలు, విధాలు, లాభాలు, నష్టాలు, గణాంకాలు, సామెతల, జాతీయాల, నినాదాల, కోటేషన్ల ప్రయోగం ఉండాలి. పద్ధతులు ఉండాలి. అదేవిధంగా నివారణా మార్గాలు, నియంత్రణ చర్యలు ఉండాలి. ప్రభుత్వ, పాత్ర, పత్రిక, ఎలక్ట్రానిక్ రంగాల పాత్ర విద్యార్థుల పాత్ర వివరించాలి. చివరలో విద్యార్థి తన అభిప్రాయాన్ని రాయాలి.

i) మాతృభాష పరిరక్షణకు తీసుకోవలసిన చర్చలు
మాతృభాష బోధన - అభ్యాసం-
పాఠశాలలో అమలు- పరిరక్షణ - అధికారుల దృష్టికి తీసు కెళ్ళడం/ అమలుకు చర్యలు- - భాష పట్ల అవగాహన - సరళత - అమలుపై పర్యవేక్షణ

ii) ఆరోగ్యమే మహాభాగ్యము.
ఆరోగ్యం - వైద్యుల అవసరం - ప్రథమ చికిత్స- పోషకాహార విలువలు కలిగిన ఆహారం- జంక్ ఫుడ్ నిషేధం- వ్యాయామం- యోగా చేయడం - మంచినీరు ఎక్కువగా తీసుకోవడం - ప్రజల్లో అవగాహన కల్పించడం.
ముందు జాగ్రత్తగా వ్యవహరించడం

111) పర్యావరణ పరిశుభ్రత –

చెట్ల పెంపకము-మొక్కలు నాటడం-పర్యావరణము కాపాడడము- పరిసరాల పరిశుభ్రత –చెత్త ఏరివేయడం-వీధులను శుభ్రంగా ఉండేట్లు చూడడం-ఆరోగ్య నియమాలు పాటించడం

14. అనువదించండి **1 X 6 = 06**

మక్కికి మక్కిగా కాకుండ పేరా మొత్తం చదివి అందులో ఉన్న భావాన్ని తన స్వంత భాషలో రాయాలి. కొత్తవి రాయకూడదు. ఉన్న భావం పోకూడదు. ప్రతి అంశం రావాలి ఆత్మ చెడకూడదు. అలా రాస్తే 5 మా భాషాశైలికి 1 మా

తిరుపతి శాస్త్రి మరియు వెంకటశాస్త్రి సంస్కృత తెలుగు భాషలలో మహోన్నత కోవకు చెందిన కవులు. వారు తమ ప్రాంతానికి చెందిన పాలకుల నుండి గౌరవాలు పొందాలని సహజంగానే కోరుకొనే వారు. అయితే కవితా పాండిత్యంతో కానీ, విద్యావిషయక ప్రతిభతో కానీ జీవనోపాధి కల్పించే కాలం కాదది. సాహిత్య ప్రస్థానం విషయంలో తప్పకుండా ధనవంతుల మరియు స్థానిక ప్రభువుల యొక్క దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసిన అవసరం వుండేది. కాబట్టి స్థానిక ప్రభువుల యొక్క ప్రాపకం మరియు గుర్తింపు పొందడమే కవుల లక్ష్యంగా వుండేది. కొందరు రాచగృహాల సాంస్కృతిక సంరక్షకత్వము, మరికొందరు దాతృత్వ, వైదుష్యాలకు ప్రతీకలుగా ఉన్నారు.